

మాట్లాడుతున్న బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకుడు యాదగిరి ముదిరాజ్

## ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 25 : ముదిరాజ్‌ల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ముదిరాజ్‌లంతా సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ నేత, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ అన్నారు. శనివారం కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి, విశ్వనాథ్‌పల్లి, బందారం, అంకిరెడ్డిపల్లి గ్రామాల ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ముదిరాజ్ సామాజిక వర్గాన్ని కేవలం ఓటు బ్యాంకు కోసమే ఉపయోగించుకున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముదిరాజ్‌లకు పెద్దపీట వేసిందన్నారు. సీఎం కేసీఆర్ చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లో చేపలు పట్టే హక్కు ముదిరాజ్‌లకు కల్పించి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ రవీందర్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు జిర్ర రాజు, ముదిరాజ్ సంఘం నాయకులు స్వామి, సున్నం భాస్కర్, కనకయ్య, సార్ల బాలనర్సు, శ్రీనివాస్, లింగం, విశ్వనాథ్‌పల్లి గ్రామ అధ్యక్షుడు ఆరుట్ల కనకయ్య, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## మళ్లీ సీఎం కేసీఆరే రావాలి



బీఆర్ఎస్‌లో చేరిన యువకులకు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న రాధాకృష్ణశర్మ

జగదేవ్‌పూర్, నవంబర్ 25 : సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, మళ్లీ సీఎం కేసీఆరే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల సమన్వయకర్త రాధాకృష్ణశర్మ తెలిపారు. శనివారం జగదేవ్‌పూర్‌తోపాటు బీబీనగర్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏండ్లు కాంగ్రెస్ పాలనను చూసి ప్రజలు విసుగు చెందారన్నారు. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుబీమా పథకాలు అన్నదాతల గుండెల్లో చెరగని ముద్ర వేశాయన్నారు. అనంతరం జగదేవ్‌పూర్ పట్టణానికి చెందిన 20 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరినవారికి రాధాకృష్ణశర్మ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు, ఎంపీటీసీ కవితాశ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాతకు అండగా నిలవాలి



ములుగు కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న అంజిరెడ్డి

ములుగు, నవంబర్ 25 : అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్‌కు ప్రతిఒక్కరూ అండగా నిలవాలని డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం ములుగులో బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ర్టాన్ని సాధించి ప్రగతి పరుగులు పెట్టిస్తున్న సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి ఆశీర్వదించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహదేవుని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ లింగ హరిబాబు, మాజీ సర్పంచ్ చింతకింది కిష్టయ్య, నాయకులు బాలు, చంద్రశేఖర్, భూచక్రం, నగేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా సీఎం కేసీఆర్ వెంటే..

### ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి



జై కేసీఆర్ అంటూ నినదిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, రాజమౌళి, సుధాకర్‌రెడ్డి, నాయకులు

గజ్వేల్‌అర్బన్, నవంబర్ 25 : గజ్వేల్ నియోజకవర్గ ప్రజలంతా సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారని, మరోసారి అభివృద్ధికి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని ప్రధాన రహదారిలో రెండువైపులా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూంరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి వ్యాపార సముదాయాల్లో ప్రచారం నిర్వహించారు. గజ్వేల్ పట్టణం అన్ని వసతులతో ప్రజల జీవనానికి సౌకర్యంగా ఉండడంతో ఇక్కడికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. 60 ఏండ్లు గజ్వేల్ పట్టణంతోపాటు నియోజకవర్గంలో ఎన్ని కష్టాలు ఉండేవో స్థానిక ప్రజలకు తెలుసన్నారు. కేవలం పదేండ్లలో వందేండ్ల అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. మరోసారి కేసీఆర్ సీఎం అయితే హైదరాబాద్ కంటే గొప్పగా గజ్వేల్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే హైదరాబాద్‌కు దీటుగా రహదారులు, రింగురోడ్డు, ప్రభుత్వ భవనాలు, అన్ని మౌలిక వసతులను కేసీఆర్ సమకూర్చారని చెప్పారు. భవిష్యత్‌లో మరిన్ని సౌకర్యాలు రాబోతున్నాయన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో గజ్వేల్ నియోజకవర్గం దూసుకుపోతుందన్నారు. అందుకే మూడోసారి కేసీఆర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, బబ్బూరి రజిత, బాలమణీశ్రీనివాస్‌రెడ్డి, భాగ్యలక్ష్మీదుర్గాప్రసాద్, మర్కంటి వరలక్ష్మీకనకయ్య, చందనారవీందర్, విద్యారాణీశ్రీధర్, పంబాల శివఅర్చన, రాష్ట్ర నాయకులు విరాసత్ అలీ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా, ప్రధాన కార్యదర్శి బొగ్గుల సురేశ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్సీ సంతోష్‌గుప్తా, బీఆర్ఎస్ నాయకులు పరమేశ్వరాచారి, ఆర్‌కే శ్రీను, షరీఫ్, నరేశ్‌గౌడ్, రాజాగౌడ్, కుర్రె సాయిరెడ్డి, సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను మరోసారి దీవించాలి

### ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



అప్పాదీపూర్‌లో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, నవంబర్ 25 : ప్రాజెక్టు నిర్మాణం కోసం భూసేకరణ చేశారు తప్పా.. మరే ఉద్దేశం లేదని దేవుడి మీద ప్రమాణం చేసి చెప్తుతున్నా.. మీ ఊరు, మీ భూములను ఎవరూ తీసుకోరని, కేసీఆర్‌ను మరోసారి దీవించాలని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కోరారు. శనివారం మండల పరిధిలోని కొల్గూరు, అప్పాదీపూర్, శేర్‌పల్లి, దిలాల్‌పూర్, జాలిగామ, ధర్మారెడ్డిపల్లి, గిరిపల్లి, రంగంపేట, బంగ్లావెంకటాపూర్, మాక్తమాసాన్‌పల్లి, కొమటిబండ, సింగాటం, రిమ్మనగూడ, అక్కారం, దాతర్‌పల్లి, శ్రీగిరిపల్లి గ్రామాల్లో ఎఫ్‌డీసీ చైర్మన్ రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కేసీఆర్ అధికారంలోకి వస్తే వ్యవసాయ భూములు తీసుకుంటారని చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దన్నారు. తెలంగాణలోని రైతుల బాగోగుల కోసం తీసుకున్న భూముల్లో ప్రాజెక్టులు నిర్మించి సాగు నీరందిస్తున్న గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో తెలంగాణ ప్రభుత్వం గ్రామాలతోపాటు పట్టణాలను అభివృద్ధి చేసిందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. రోడ్డు షోలో ఏఎంసీ చైర్మ న్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధు, నాయకులు రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, అశోక్, వెంకటేశంగౌడ్, రవీందర్‌రావు, చంద్రమోహన్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, అహ్మద్, ఎంపీటీసీ జ్యోతిస్వామి, కృష్ణాగౌడ్, సర్పంచులు దివ్య, కనకయ్య, శివయ్య, జనార్దన్‌రెడ్డి, లక్ష్మణ్, బాల్‌చంద్రం పాల్గొన్నారు.

## గ్యారెంటీలను నమ్మొద్దు.. కేసీఆర్‌ను మరువద్దు



ములుగు : జుబేర్‌పాషా ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

ములుగు, నవంబర్ 25 : కాంగ్రెస్ నాయకులు చెబుతున్న గ్యారెంటీలను ప్రజలు నమ్మొద్దని, అన్నివర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న కేసీఆర్‌ను మరువద్దని బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా ప్రజలకు సూచించారు. శనివారం ములుగు మండలం కొత్తూరుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. జుబేర్‌పాషా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కేసీఆర్‌కు లక్ష ఓట్ల మెజార్టీని అందించాలని కోరారు.

**సీఎం కేసీఆర్‌కు మైనార్టీల సంపూర్ణ మద్దతు..**

మండల కేంద్రం ములుగుకు చెందిన మైనార్టీలు సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ జహంగీర్ , బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా ఆధ్వర్యంలో మైనార్టీ విభాగం శ్రేణులంతా తమ మద్దతు బీఆర్ఎస్‌కే అంటూ ప్రకటించారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, నాయకులు, సులేమాన్, జహంగీర్ పాల్గొన్నారు.



ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వేదపండితులు

## భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠాపనోత్సవాలు

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 25 : కొండపాక పరిధిలోని ఆనంద నిలయం ఆవరణలో అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమారామలింగేశ్వరస్వామి ప్రతిష్ట మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతిస్వామి పర్యవేక్షణలో ఉత్సవాలు నిర్వహించారు. మొదటిరోజు వరుణ యాగం, గోపూజ, గురువందనం, శాంతిపోఠం, గణపతిపూజ, పుణ్యాహవచనం, మాతృకా, నంది దేవత ఆహ్వా నం, దీక్షాధారణ, పంచగవ్యప్రశన, రక్షాబంధనం, మోగినీ, బ్రహ్మాది దేవతల ఆవాహనములు, కలశ స్థాపన, వేద పారాయణం, మూల మంత్ర జపములు, చండీ పా రాయణం తదితర పూజలు నిర్వహించారు. అంతకు ముందు పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతిస్వామికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆనంద నిలయ సలహాదారుడు, ప్రభుత్వ సలహాదారుడు కేవీ రమణాచారి, ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఆనంద నిలయంలోని ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం